మెదక్‌రూరల్ : పేరూరులోని గరుడగంగ ఆలయ సమీపంలో భక్తుల స్నానాలు

చిలిపిచెడ్ : చిట్కుల్ చాముండేశ్వరి ఆలయ సమీపంలోని మంజీరాలో స్నానాలు చేస్తున్న భక్తులు

పెద్దశంకరంపేట : కొప్పోల్ ఉమాసంగమేశ్వర ఆలయంలోని కోనేరులో భక్తుల స్నానాలు

మంజీరాలో మాఘ స్నానాలు

చిలిపిచెడ్ : చాముండేశ్వరి ఆలయంలో అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

పెద్దశంకరంపేట : కొప్పోల్‌లోని ఉమాసంగమేశ్వర ఆలయంలో భక్తుల రద్దీ

- చిట్కుల్ చాముండేశ్వరి ఆలయంలో భక్తుల పూజలు
- జనసంద్రంగా మంజీరా తీరం
- జిల్లావ్యాప్తంగా ఆలయాల్లో హోమాలు, ప్రత్యేక పూజలు

చిలిపిచెడ్, ఫిబ్రవరి 9: మాఘ అమావాస్య సందర్భంగా మంజీరానదిలో స్నానాలు చేసేందుకు, చాముండేశ్వరి అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు శుక్రవారం భారీ సంఖ్యలో తరలివచ్చారు. చిలిపిచెడ్ మండలంలోని చిట్కుల్ గ్రామ శివారులో చాముండేశ్వరి ఆలయానికి మాఘ అమావాస్య సందర్భంగా భక్తులతో రద్దీ నెలకొన్నది. అర్చకుడు ప్రభాకర్ శర్మ అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు చేశారు. తూప్రాన్ డీఎస్పీ యాదగిరి రెడ్డి, ఎస్సై షేక్ మహబూబ్ తన సిబ్బందితో మంజీరా నది, ఆలయం వద్ద భారీ పోలీస్ భద్రత ఏర్పాటుచేశారు.

శివస్వాముల పాదయాత్ర

చిలిపిచెడ్ మండలం ఫైజాబాద్ గ్రామా నికి చెందిన శివస్వాములు మాఘ అమావాస్య సందర్భంగా చాముండేశ్వరీ ఆలయం వరకు పాదయాత్రగా వెళ్లారు.

గరుడ గంగ మంజీరాలో..

మెదక్ రూరల్, ఫిబ్రవరి 9 : మాఘ అమావాస్య సందర్భంగా మెదక్ మండలంలోని పేరూరు గరుడగంగ సరస్వతీ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పూజారి దోర్బల రాజమౌళి శర్మ ఆధ్వర్యంలో సరస్వతీ మాతకు ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు గరుడ గంగ మంజీరా పుష్కర ఘట్ వద్ద పుణ్యస్నానలు చేసి, గంగమ్మకు పసుపు కుంకుమతో వాయినాలు సమర్పించారు.

కొప్పోల్‌లో మాఘ అమావాస్య..

పెద్దశంకరంపేట, ఫిబ్రవరి 9: మాఘ అమావాస్య సందర్భంగా కొప్పోల్ ఉమా సంగమేశ్వర ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఆలయంలోని కోనేరులో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించి, స్వయంభూ లింగానికి జలాభిషేకాలు చేశారు. ఆలయంలో అభిషేకాలు, ఆకులపూజ, అన్నపూజ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు కిష్టప్పగారి సంగమేశ్వర్ మంచినీటి సౌకర్యం, అన్నదానం చేశారు. స్వామివారిని దర్శించుకునేందుకు హైదరాబాద్, నిజామాబాద్ జిల్లాలతోపాటు రేగోడ్, అల్లాదుర్గం, జోగిపేట, నారాయణఖేడ్, కల్హేర్, టేక్మాల్, పాపన్నపేట మండలాల ప్రజలు తరలివెళ్లారు.

ఉమాసంగమేశ్వరుడికి మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి పూజలు

కొప్పోల్ ఉమాసంగమేశ్వర ఆలయంలో మాఘ అమావాస్య పురస్కరించుకుని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట ఎంపీపీ జంగం శ్రీనివాస్, జడ్పీటీసీ విజయరామరాజు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మురళీపంతులు, వైస్ఎంపీపీ లక్ష్మీరమేశ్ ఉన్నారు.

కర్నాల్‌పల్లిలో రేణుకాఎల్లమ్మ కల్యాణం

చేగుంట/ రామాయంపేట, ఫిబ్రవరి 9 : మాఘ అమావాస్య సందర్భంగా మండలంలోని కర్నాల్‌పల్లి గౌడసంఘం, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కర్నాల్‌పల్లి రేణుకా ఎల్లమ్మ కల్యాణం నిర్వహించారు. రేణుకా ఎల్లమ్మ, జమదగ్నిల కల్యాణోత్సవంలో మహిళలు ఎల్లమ్మ అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించుకున్నారు. సాయంత్రం బోనాలు తీశారు. నిర్వహికుడు వెంకట్‌రెడ్డి అన్నదానం చేశారు.

ఎల్లమ్మ ఆలయంలో కుంకుమార్చన

రామాయంపేటలోని రేణుకా ఎల్లమ్మ ఆలయంలో వార్షికోత్సవాల సందర్భంగా శుక్రవారం కుంకుమార్చన చేశారు. అమ్మవారికి అభిషేకాలు, నైవేద్యాలు, మంగళహారతులు సమర్పించారు. ఎల్లమ్మ దేవతకు వేదమంత్రాలు చదువుతూ పూజలు చేశారు. అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు.

చేగుంట : కర్నాల్‌పల్లిలో అమ్మవారికి పూజలు

ఘనంగా నర్సింహస్వామి జాతర

రామాయంపేటలోని నర్సింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పూజారి వెంకట రమణాచార్యులు స్వామికి అభిషేకాలు, మంగళహారతులు, నైవేద్యాలు సమర్పించారు. రాతిబండల సందుల్లో కొలువైన నర్సింహస్వామిని భక్తులు దర్శించుకుని పూజలు చేశారు.

నేడు శబరిమాత ఆశ్రమ వార్షికోత్సవం

మెదక్ రూరల్, ఫిబ్రవరి 9 : మెదక్ మండలంలోని మంబోజిపల్లిలో శబరిమాత ఆశ్రమ 17వ వార్షికోత్సవాన్ని నేడు నిర్వహించనున్నట్లు పూజారి మల్లన్నస్వామి తెలిపారు. దీపారాధన, గీతా పారాయణం, స్వామికి అభిషేకం, శబరిమాత పూజలు జరుగుతున్నాయి. ఆదివారం మల్లన్న కల్యాణం నిర్వహిస్తారు.

చేగుంట : కర్నాల్‌పల్లిలో రేణుకాఎల్లమ్మ కల్యాణోత్సవం

పెద్దశంకరంపేట : కొప్పోల్ ఆలయ ప్రాంగణంలో భక్తుల సందడి

చిలిపిచెడ్ : చిట్కుల్‌లో చాముండేశ్వరి ఆలయంలో దర్శనం కోసం క్యూలో భక్తులు

రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

ఎస్పీ బాలస్వామి

మెదక్ అర్బన్, ఫిబ్రవరి 9: వాహనాదారులు రోడ్డు నియమాలు పాటించాలని, ప్రమాదాల నివారణలో భాగస్వాములు కావాలని ఎస్పీ బాలస్వామి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రవాణా శాఖ ఉత్తర్వుల మేరకు నెంబర్ ప్లేట్ లేని వాహనాలను, వేగంగా నడుపుతూ తోటి వాహనదారులు, పాదచారులను భయభ్రాంతులకు గురిచేస్తున్న వారిపై స్పెషల్ డ్రైవ్ చేపడతామని పేర్కొన్నారు. వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. మైనర్లు వాహనాలు నడిపితే సెక్షన్ 199(ఎ) ఎంవీ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి రూ.25వేల జరిమానా, జైలు శిక్ష విధిస్తారని తెలిపారు.

మెదక్ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలి

మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 9: స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా మార్చి 1 నుంచి పొడి చెత్తను మంగళ, శుక్రవారాల్లో, తడి చెత్తను సోమ, బుధ, గురు, శనివారాల్లో సేకరించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ జానకీరామ్‌సాగర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పొడి, తడి చెత్తను రోజూ వార్డుల్లోకి వచ్చే స్వచ్ఛ ఆటో, ట్రాక్టర్లకు అందజేసి మున్సిపల్ కార్మికులకు సహకరించాలని కోరారు. చెత్తను బహిరంగ ప్రదేశాలల్లో వేయరాదన్నారు.

విద్య వైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయాలి

మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 9: విద్య, వైజ్ఞానిక మహాసభను విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సంగయ్య, వెంకట్రాంరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. అంతరాలు లేని విద్య, ప్రజల హక్కు, ప్రభుత్వ బాధ్యత అనే నినాదంతో ఈనెల 11, 12వ తేదీల్లో ఖమ్మంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

మెదక్ ఎంపీ స్థానాన్ని బీసీలకు కేటాయించాలి

మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 9: మెదక్ ఎంపీ స్థానాన్ని బీసీలకు కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు మల్లేశం శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. పార్టీల కతీతంగా బీసీలను గౌరవించాలన్నారు. బీసీ వర్గాలకు ప్రాధాన్యతనిచ్చే పార్టీలకు మద్దతు తెలుపాలని కోరారు.

12న పీఎం జాతీయ అప్రెంటీస్ మేళా

మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 9: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐటీఐలో ఈ నెల 12న ప్రధానమంత్రి జాతీయ అప్రెంటీస్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ చంద్రశేఖర్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా పరిశ్రమల్లో అప్రెంటీస్ చేసేందుకు ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐల్లో అన్ని ట్రేడ్‌ల్లో ఉతీర్ణులైన అభ్యర్థులు తమ బయోడేటాలతో సంబంధిత విద్యార్హత ధ్రువీకరణ పత్రాలతో మేళాకు హాజరుకావాలని సూచించారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

వెల్దుర్తి, ఫిబ్రవరి 9: జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని వెల్దుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 6 నుంచి పదో తరగతి విద్యార్థులకు మండల స్థాయి ఉపన్యాస, చిత్రలేఖనం, కవిత్వం పోటీలు నిర్వహించినట్లు ఎంఈవో యాదగిరి తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. మొదటిస్థానంలో నిలిచిన విద్యార్థులను జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు ఎంఈవో తెలిపారు.

అక్రమ మైనింగ్‌పై కేసు

అల్లాదుర్గం, ఫిబ్రవరి 9: అక్రమ మైనింగ్‌కు పాల్పడుతున్న క్రషర్ నిర్వాహకుడు నయీంపై అల్లాదుర్గం పోలీసులు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రవీణ్‌రెడ్డి తెలిపారు. మండలంలోని ముస్లాపూర్ గ్రామ శివారులో ఉన్న ప్రభుత్వ భూమిలో మైనింగ్ కోసం రెండున్నర ఎకరాలకు అనుమతి తీసుకుని ఐదెకరాల్లో మైనింగ్ చేశాడు. ఈ విషయం కలెక్టర్ దృష్టికి రావడంతో రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టి మైనింగ్‌ను రద్దుచేశారు. అక్రమంగా మైనింగ్ చేపడుతున్న క్రషర్ నిర్వాహకుడిపై తహసీల్దార్ సతీశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

గుండెపోటుతో కార్మికుడు మృతి

రామాయంపేట, ఫిబ్రవరి 9: మండలంలోని అక్కన్నపేటకు చెందిన సపాయి కార్మికుడు తుడుం స్వామి(55) గుండెపోటుతో శుక్రవారం మృతి చెందాడు. రోజూ చెత్త ట్రాక్టర్‌ను నడిపే స్వామి శుక్రవారం ఉదయం చాతిలో నొప్పి రావడంతో తోటి కార్మికులకు తెలిపాడు. వెంటనే ఓ ఆటోలో స్థానికంగా ప్రైవేట్ దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించడంతో వేరే దవాఖానకు తరలించేలోపు మార్గమధ్యలో మృతిచెందాడు. మృతుడి కుటుంబాన్ని తహసీల్దార్ రజినీకుమారి, కార్యదర్శి సరిత, మాజీ సర్పంచ్ నర్సమ్ముసిద్ధిరాములు పరామర్శించారు. అంత్య క్రియల నిమిత్తం రూ.10వేలు అందజేశారు. మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పీహెచ్‌సీల్లో పనులు పూర్తి చేయాలి

- పారదర్శకంగా ఈవీఎంల మొదటి స్థాయి తనిఖీ
- కలెక్టర్ రాజర్షి షా

అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజర్షి షా

మెదక్, ఫిబ్రవరి 9 (నమస్తే తెలంగాణ): జిల్లాలోని పీహెచ్‌సీల్లో పెండింగ్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ రాజర్షిషా ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని కలెక్టరేట్‌లో వైద్యాధికారులు, పంచాయతీరాజ్ ఇంజినీర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా 15వ ఆర్థిక కమిషన్ ద్వారా మంజూరైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనులు, పెండింగ్‌లో ఉన్న భవనాల నిర్మాణాలు, ఇతర పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సర్దన, చేగుంట, మనోహరాబాద్, తూప్రాన్, పాపన్నపేట, పెద్దశంకరంపేట, ఆయా మండలాల్లో పెండింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. ఉపాధి పథకంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో డీఎంహెచ్‌వో డాక్టర్ చందునాయక్, పీఆర్ ఈఈ నర్సింహులు, డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయనిర్మల పాల్గొన్నారు.

పారదర్శకంగా ఎఫ్‌ఎల్‌సీ నిర్వహణ

ఈవీఎం యంత్రాల మొదటి స్థాయి తనిఖీ పారదర్శకంగా ఇంజినీర్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలకు ఎఫ్‌ఎల్‌సీ, వెబ్ కాస్టింగ్, ఈవీఎంల నిర్వహణ విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. 1197 బ్యాలెట్ యూనిట్లు 50.37 శాతం, 777 కంట్రోల్ యూనిట్లు 59 శాతం, 911 వీవీప్యాట్లు 50శాతం పరిశీలన నిపుణుల పర్యవేక్షణలో పూర్తయ్యాయన్నారు. కలెక్టర్‌తో మెదక్ ఆర్డీవో రాజేశ్వర్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ హర్ద్దీప్‌సింగ్ ఉన్నారు.

అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్

- మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి
- మాజీ సర్పంచ్‌లకు సన్మానం

పెద్దశంకరంపేట, ఫిబ్రవరి 9: అబద్ధపు హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిందని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మాజీ సర్పంచ్‌లను కొత్తపేటలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6 గ్యారెంటీలంటూ 420 హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్, జడ్పీటీసీ విజయరామరాజు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మురళీపంతులు, వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేశ్, మాజీ కుంట్ల రాములు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బోండ్ల దత్తు, ఎంపీటీసీ వీణా సుబాశ్‌గౌడ్, నాయకులు శంకరయ్య, కోనం అంజయ్య, శంకర్‌గౌడ్, రవిందర్, కిషన్ తదితరులున్నారు.

హరీశ్‌రావు అంటే రేవంత్‌కు భయం

శివ్వంపేట, ఫిబ్రవరి 9: అనుభవజ్ఞులైన ఎమ్మెల్యే హరీశ్‌రావు బీఏసీ సమావేశానికి వస్తే సీఎం రేవంత్‌రెడ్డికి ఎందుకంత భయం పట్టుకున్నదని ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షుడు కల్లూరి హరికృష్ణ అన్నారు. శుక్రవారం శివ్వంపేటలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే హరీశ్‌రావు బీఏసీ సమావేశానికి వస్తే తాను రానని సీఎం పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రేవంత్‌రెడ్డికి పనిచేసిన అనుభవం లేదని, శాసనసభ వ్యవహారాల మీద కనీస అవగాహన లేదని విమర్శించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు గొల్ల చంద్రకళ శ్రీశైలంయాదవ్, రాజు, అశోక్‌రెడ్డి, తాటికొండ రాజశేఖర్‌గౌడ్, హర్జ్యానాయక్, తాటికొండ నవీన్, కమటాల నాగయ్య తదితరులు ఉన్నారు.

ఆటో కార్మికులను ఆదుకోవాలి

నర్సాపూర్, ఫిబ్రవరి 9: ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఆటో కార్మికులకు మద్దతుగా శుక్రవారం ఆయన ఆటో నడిపించి నిరసన తెలిపారు. రాష్ట్రంలోని ఆటో కార్మికులకు ప్రతి నెల ప్యాకేజీ ప్రకటించాలని కోరారు. ఆయనతో నాయకులు భిక్షపతి, బాల్‌రెడ్డి, ఆంజనేయులు గౌడ్ ఉన్నారు.

ఏడుపాయలకు ఆర్టీసీ బస్సుల కొరత

కొల్చారం, ఫిబ్రవరి 9 : ఏడుపాయల దేవాలయానికి సమయానికి బస్సులు రాక భక్తులు ఇబ్బందులకు గురయ్యారు. శుక్రవారం మాఘ అమావాస్య సందర్భంగా ఏడుపాయలకు జంటనగరాలతో పాటు పలు జిల్లాల వ్యాప్తంగా మంజీరా నదిలో పుణ్యస్నానాలు ఆచరించడానికి భక్తులు పెద్ద ఎత్తున శుక్రవారం తరలివచ్చారు. ఆర్టీసీ అధికారులు ప్రయాణికుల రద్దీకనుగుణంగా బస్సులు నడపకపోవడంతో కొల్చారం మండలంలోని పోతంశెట్‌పల్లి చౌరస్తా సమీపంలో ప్రతి బస్సు టాప్‌ఫై ఎక్కారు.

గుడిసె దగ్ధం

తూప్రాన్, ఫిబ్రవరి 9: గుడిసె దగ్ధమై ఆస్తి నష్టం వాటిల్లిన ఘటన తూప్రాన్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వెనకాల శుక్రవారం జరిగింది. కండెల నర్సింహులు తన కుటుంబంతో కలిసి గుడిసెలో నివసిస్తున్నాడు. శుక్రవారం ఉదయం ప్రమాదవశాత్తు నిప్పంటుకున్నది. దీంతో గుడిసెలో దాచిన రూ.3లక్షల నగదు, నాలుగు తులాల బంగారు ఆభరణాలు, బియ్యం, సామగ్రి కాలిపోయాయని, రూ.8.50 లక్షల ఆస్తినష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు. తూప్రాన్ ఆర్ఐ నాగరాజు పంచనామా నిర్వహించి తహసీల్దార్‌కు నివేదిక అందజేశారు.

తల్లీకూతుర్ల ఆచూకీ లభ్యం

టేక్మాల్, ఫిబ్రవరి 9: మండలంలోని అచ్చన్నపల్లికి చెందిన కడల లావణ్య, కూతురుతో సహా సోమవారం ఇంటి నుంచి వెళ్లి తప్పిపోయింది. టేక్మాల్ పోలీస్‌స్టేషన్‌లో లావణ్య సోదరుడు మల్లేశ్ ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి లావణ్య కోసం గాలించారు. శుక్రవారం జోగిపేటలో లావణ్య, ఆమె కూతురి ఆచూకీ లభించింది. వారిని పోలీసులు తీసుకొచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

పాఠశాలకు రోజూ హాజరుకావాలి : డీఈవో

- డీఈవో రాధాకిషన్
- తల్లిదండ్రులకు కౌన్సెలింగ్

ధర్పల్లిలో విద్యార్థి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇస్తున్న డీఈవో రాధాకృష్ణ

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 9: విద్యార్థులు క్రమం తప్పకుండా రోజూ పాఠశాలకు హాజరుకావాలని డీఈవో రాధాకిషన్ సూచించారు. శుక్రవారం చిన్నశంకరంపేట మండలంలోని ధర్పల్లి జడ్పీ పాఠశాలను ఆయన సందర్శించారు. పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థి సరిగ్గా రాకపోవడంతో స్వయంగా డీఈవో ఆ విద్యార్థి ఇంటికి వెళ్లి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. పదో తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఆయన వెంట ఎంఈవో బుచ్చానాయక్, హెచ్ఎం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఉన్నారు.

గృహజ్యోతిని సద్వినియోగం చేసుకోవాలి

రామాయంపేటలో వివరాలు సేకరిస్తున్న డీఈ రాజేందర్ నాయక్, విద్యుత్ సిబ్బంది

రామాయంపేట, ఫిబ్రవరి 9: గృహజ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తూప్రాన్ డివిజనల్ ఇంజినీర్ రాజేందర్‌నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం రామాయంపేటలో గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించి, కరెంట్ మీటర్ బిల్లులను ఆన్‌లైన్ చేస్తున్న పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డీఈ మాట్లాడుతూ ప్రభుత్వం గృహజ్యోతిలో ప్రతి ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచితంగా అందిస్తున్నదన్నారు. గృహజ్యోతిలో విద్యుత్ వినియోగదారులు తమ మీటర్ నెంబర్, సెల్‌ఫోన్ నెంబర్, ఆధార్‌కార్డు, రేషన్ కార్డు నెంబర్లను ఆన్‌లైన్ చేసుకోవాలన్నారు. వీటిని ఆన్‌లైన్ చేసుకుంటే 200 యూనిట్ల విద్యుత్‌కు అర్హులవుతారన్నారు. తమ సిబ్బంది తూప్రాన్ విద్యుత్ డివిజన్ వ్యాప్తంగా అన్ని సబ్‌స్టేషన్ ప్రాంతాల్లోని ఇంటింటికీ తిరిగి ఆన్‌లైన్ చేస్తారన్నారు. కార్యక్రమంలో రామాయంపేట ఏడీఈ సుధాకర్, ఏఈ పెంట్యానాయక్, లైన్‌మెన్ పంబాల శ్రీనువాస్ తదితరులు ఉన్నారు.

ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలి

మాట్లాడుతున్న నెహ్రూ యువకేంద్ర సంఘటన్ ఉమ్మడి జిల్లా యువజన అధికారి రంజిత్‌రెడ్డి

మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 9: ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని నెహ్రూ యువకేంద్ర సంఘటన్ ఉమ్మడి జిల్లా యువజన అధికారి రంజిత్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ హెచ్ఐవీ, ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొట్టడం ప్రజలందరీ బాధ్యత అన్నారు. తామను తాము రక్షించుకోలేకపోతే అందరికీ హాని జరుగుతుందన్నారు. 2030 నాటికి ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలన్నారు. జిల్లా యువజన అధికారి శంకర్ రాథోడ్, ఐసీటీసీ కౌన్సెలర్ గోపి మాట్లాడారు. అనంతరం వ్యాసరచన, చిత్రలేఖనం, క్వీజ్ పోటీల విజేతలకు నగదు అందజేశారు. కార్యక్రమంలో కార్యక్రమ అధికారి కిరణ్‌కుమార్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ హుస్సేన్ పాల్గొన్నారు.

'పీవీకి భారతరత్న' పై సంబురాలు

మెదక్ మున్సిపాలిటీ/ పెద్దశంకరంపేట, ఫిబ్రవరి 9: మాజీ ప్రధాని, స్వర్గీయ పీవీ నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న పురస్కారం ప్రకటించినందుకు శుక్రవారం మెదక్‌లోని రాందాస్ చౌరస్తాలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. మాజీ ప్రధాని పీవీ నర్సింహారావుకు భారతరత్న ప్రకటించడంపై పెద్దశంకరంపేట మండల బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక కార్యాలయంలో మండలాధ్యక్షుడు విఠల్, నాయకులు శ్రావణ్, కృష్ణ నివాళులర్పించారు.

కన్న తండ్రికి కూతురు కర్మకాండ

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 9: మండలంలోని మడూర్‌లో కన్న తండ్రికి ఓ కూతురు శుక్రవారం కర్మకాండ నిర్వహించి రుణం తీర్చుకున్నది. మడూర్ గ్రామానికి చెందిన నర్సింహులు (48), శ్యామల దంపతులు. వీరికి ఇద్దరు కూతుళ్లు. పెద్దకూతురు నవనీతకు పెళ్లి అయింది. కాగా, నర్సింహులు గుండెపోటుతో మృతి చెందాడు. కుమారుడు లేకపోవడంతో అంత్యక్రియల విషయంలో జాప్యం జరిగింది. దీంతో ఆయన చిన్న కూతురు దివ్య నర్సింహులు కర్మకాండ నిర్వహించింది. బాధిత కుటుంబాన్ని అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు రామచంద్రంతో పాటు స్థానిక నాయకులు పరామర్శించారు.

కార్మికుడి మృతి

మనోహరాబాద్, ఫిబ్రవరి 9: పరుపుల తయారీ కంపెనీలోని రబ్బర్ ఫామ్‌లో పడి కార్మికుడు మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. మనోహరాబాద్ ఎస్సై కరుణాకర్‌రెడ్డి తెలిపిన వివరాలు.. మండలంలోని కాళ్లకల్ పారిశ్రామిక వాడలోని ఒక పరుపుల తయారీ పరిశ్రమలో రాజస్థాన్‌కు చెందిన కిశోర్(18) రెండు నెలలుగా పని చేస్తున్నాడు. రబ్బర్ ప్రెస్ అయ్యే మిషన్ వద్ద పని చేస్తూ ప్రమాదవశాత్తు ఫామ్‌లో పడి ఊపిరాడక అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. కిశోర్‌ను మేడ్చల్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఎస్సీ వర్గీకరణకు తీర్మానం పంపాలి

రామాయంపేట, ఫిబ్రవరి 9 : ఎస్సీ వర్గీకరణతోనే మాదిగలకు న్యాయం జరుగుతుందని మాదిగ జేఏసీ మెదక్ జిల్లా అధ్యక్షుడు కర్రె రమేశ్ అన్నారు. శుక్రవారం రామాయంపేటలో విలేకరులతో మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణపై బిల్లు ప్రవేశపెట్టి పార్లమెంటుకు పంపాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు పెట్టి పార్లమెంటుకు పంపినా బీజేపీ నాయకులు స్పందించలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ బిల్లు పెడితేనే ఎస్సీలకు న్యాయం జరుగుతుందన్నారు.

స్వచ్ఛత పాటించాలి

నిజాంపేట, ఫిబ్రవరి9: గ్రామ పరిసరాల శుభ్రతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చల్మెడ ప్రత్యేకాధికారి (ఎంపీడీవో) జగదీశ్వర్ చారి కోరారు. శుక్రవారంస్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా చల్మెడలోని ప్రధాన వీధుల్లో పారిశుధ్య పనులు చేయించారు. ఇంటితోపాటు గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలన్నారు. తడి, పొడి చెత్తను వేరు చేసి పారిశుధ్య కార్మికులకు అందజేయాలన్నారు.

వరి పంటల పరిశీలన

రామాయంపేట, ఫిబ్రవరి 9: మొగిపురుగు బారిన పడ్డ పంటలను రక్షించుకోవాలని, నీటి తడులు తగ్గిస్తే నివారించొచ్చని ఏవో రాజ్‌నారాయణ తెలిపారు. శుక్రవారం దంతెపల్లి, పర్వతాపూర్, కాట్రియాల, కోనాపూర్ గ్రామాల్లో పంటల వద్దకు వెళ్లి రైతులకు పలు సూచనలు సలహాలిచ్చారు. కార్యక్రమంలో ఏఈవో రాజు ఉన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ కమిటీ

నర్సాపూర్, ఫిబ్రవరి 9: టీఎస్‌యూటీఎఫ్ మండల కమిటీని జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు, ప్రధానకార్యదర్శి పద్మారావు ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్నుకున్